# తెలిసీ తెలియక నీవు

తెలిసీ తెలియక నీవు
చెడిపోకే మనసా - నీ
తలపు రామునిపైనా
నిలుపావె మనసా! || తె ||

ఆరుమూటిని కూడి
కోరాకే మనసా - నీ
వాడూ మూడుపోకు
అయ్యయ్యో మనసా! || తె ||

సిరి సంపదలూ చూసి
మరువాకె మనసా!
ఇది తెరచాటు బొమ్మలాట
తెరువే ఓ మనసా! || తె ||

ఆలీ బిడ్డల చూసీ

అతి మోహపడకే - నీ

కన్నీ జన్మములా

నారేరీ మనసా! || తె ||

పర భామాలాపేక్షా

వడబోకే మనసా - నీ

పరలోకాయము బాధ

పడలేవె ఓ మనసా! || తె ||

ఉన్నవారిని చూసి

ఉబ్బాకే ఓ మనసా

పరతత్త్వ మార్గంబూ

గనుగొనవే ఓ మనసా! || తె ||